క్లుప్తంగా

నిధుల కోసం వినతి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

గన్నేరువరం: గన్నేరువరంలో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డు బాలయ్య ఆధ్వర్యంలో నాయకులు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్‌లో బుధవారం మంత్రిని కలిసి విన్నవించగా సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొట్టె భూమయ్య, చిగురు అంజయ్య, కొలుపుల వేణు, పుల్లెల రాము, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని....

చిగురుమామిడి: చిన్నముల్కనూర్‌లోని సమస్యలను పరిష్కరించాలని బీజేవైఎం జిల్లా నాయకుడు పెసరి హరీశ్ బండి సంజయ్‌కుమార్‌కు విన్నవించారు. బుధవారం కరీంనగర్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

రోడ్డు పనులు పరిశీలన



పనులను పరిశీలిస్తున్న నాయకులు

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట నుంచి కోరటపల్లి ద్వారా గంగాధర మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు మరమ్మతు పనులను కాంగ్రెస్‌పార్టీ రామడుగు అధ్యక్షులు జవ్వాజీ హరీశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోల రమేష్, నాయకులు బొమ్మరవేని తిరుపతి, నాయకులు మేకల స్వామి, పవన్, లక్ష్మీరాజం, విజేందర్, వినయ్ పాల్గొన్నారు.

కురుమలు సత్తా చాటాలి



ఐలన్నను సన్మానిస్తున్న నాయకులు

గంగాధర: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ కులస్తులు సత్తా చాటి అధిక స్థానాలను కైవసం చేసుకోవాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి ఐలన్న అన్నారు. మండలంలోని ర్యాలపల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా ఐలన్నను గ్రామ కురుమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కురుమ సంఘం గ్రామ అధ్యక్షుడు మొట్టె ఓదెలు, ప్రధాన కార్యదర్శి జడ కమలాకర్, కోశాధికారి దానె నర్సయ్య, నాయకులు మల్లేశం, అశోక్, ఈరల్ల విజయ్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

గన్నేరువరం: చేనేత కార్మికులకు అభయహస్తం, బీమా సౌకర్యం కల్పించినందుకు పద్మశాలీ మండల, గ్రామశాఖల ఆధ్వర్యంలో జంగపల్లి గ్రామంలోని మార్కండేయ ఆలయంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుంటుక లింగయ్య, ఆంజనేయులు, శంకర్, తాటిపాముల ఆంజనేయులు, వెల్దండి భాస్కర్, శ్రీనివాస్, వెంగళ పరమేష్, దత్తు, రవి, గోపాల్, రాజేశం, సదానందం, టేలర్ రవి, పులి కనకయ్య, గుంటుక చంద్రమౌళి, అశోక్, కనకయ్య పాల్గొన్నారు.

సన్మానం

శంకరపట్నం: బీజేపీ శంకరపట్నం మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన కేశవపట్నం గ్రామానికి చెందిన ఏనుగుల అనిల్‌ను బుధవారం ఆదర్శయూత్ ఆధ్వర్యంలో సన్మానించారు. రాజకీయపార్టీలకు అతీతంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, యూత్ అధ్యక్షుడు శివకుమార్, అభిలాశ్, సంపత్, శ్రీనివాస్, శ్రీకాంత్, సభ్యులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఘనంగా జరుపుకున్నారు. హుజూరాబాద్ పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా ఉదయం నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం డాన్స్ మాస్టర్ శ్వేత ఆధ్వర్యంలో పిల్లలతో కూచిపూడి నృత్య ప్రదర్శన, పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆరెవాడ, ప్రతాపవాడ, ఇతర వాడల నుంచి బండ్ల ఊరేగింపు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఊరేగింపు రథాలను ప్రారంభించారు. వాంఛనీయ సంఘటనలు జరగకుండా టౌన్ సీఐ జి. తిరుమల్ గౌడ్ బందోబస్తు నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్, వైస్ చైర్మన్ పున్నం చందర్, డైరెక్టర్లు నాగరాజు, శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముక్క రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముత్యం రాజు, కుమారస్వామి, ప్రతాప మంజలు ఉన్నారు.

పండుగల సందర్భంగా నిర్వహించే క్రీడలతో అందరూ ఒకచోట చేరి ఆనందంగా గడుపుతారని మాజీ వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి అన్నారు. చొప్పదండి మండలం భూపాలపట్నంలో సంక్రాంతి పోటీల్లో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులతో కలిసి బహుమతుల ప్రదానంతోపాటు నగదు అందజేశారు. పండుగలు ప్రజల ఐక్యతకు నిదర్శనం కావాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువజన అవార్డు గ్రహీత, న్యాయవాది జక్కనపల్లి గణేశ్ అన్నారు. గన్నేరువరం మండలం మైలారంలో గణేశ్, ఖాసీంపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ బద్దం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఖాసీంపేటలో విజేతలకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్‌లో కయ్యం తిరుపతి ఆధ్వర్యంలో కరీంనగర్‌కు చెందిన ఇండియన్ ఫార్మసీ సౌజన్యంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో హైకాన్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మాజీ ఎంపీపీలు రాజమల్లుగౌడ్, గంగారపు లత, మాజీ ఉపసర్పంచులు పోషిన సత్యనారాయణ, కాయిత లింగారెడ్డి బహుమతులు అందజేశారు. సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మహిళలు ముగ్గులు వేశారని పేర్కొన్నారు. వీణవంక మండలంలోని చల్లూరులో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



చొప్పదండి: విజేతలకు ట్రోఫీ అందిస్తున్న మునిగాల విజయలక్ష్మి, నిర్వాహకులు



హుజూరాబాద్‌లో రథోత్సవాలను ప్రారంభిస్తున్న వొడితెల ప్రణవ్



చిగురుమామిడి: బహుమతులు ప్రదానం చేస్తున్న తిరుపతి



గన్నేరువరం: ఖాసీంపేటలో ముగ్గులు వేస్తున్న మహిళలు



గన్నేరువరం: మైలారంలో బహుమతులు అందజేస్తున్న గణేశ్



జమ్మికుంటలో మాజీ ఎంపీపీలు, మాజీ ఉపసర్పంచులు

ఆధ్యాత్మికం

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

గన్నేరువరం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని ఖాసీంపేట, పారువెల్ల, మైలారం గ్రామాల్లో శ్రీమానసాదేవి, శ్రీలక్ష్మీగణపతి, శ్రీమల్లికార్జునస్వామి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలించారు. దర్శనం కోసం బారులు తీరారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆయా ఆలయా ల చైర్మన్లు, కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామిని దర్శించుకున్న భక్తులు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామంలోని వీరభద్రస్వామి జాతర సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా నిమ్మల గౌరమ్మ నోములు

చొప్పదండి: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆర్యవైశ్య మహిళా భక్తులు నిమ్మల గౌరమ్మ, కలియుగ వైకుంఠం నోములు నిర్వహించారు. స్థానిక వైశ్య భవన్‌లో పూజల సందర్భంగా ఏర్పాటు చేసిన అలంకరణ ఆకట్టుకుంది. ఏర్పాట్లను ఆర్య వైశ్య సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.

వైభవంగా గోదారంగనాథస్వామి కల్యాణం

హుజూరాబాద్: పట్టణ శివారులోని కేసీ క్యాంపుల శ్రీవేంకటేశ్వర ఆలయంలో మంగళవారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య గోదారంగనాథస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయ ప్రధాన అర్చకుడు నందకిషోరాచార్యుడు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు కల్యాణ విశేషాలను వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, వైష్ణవ భాగతోత్తములు నమిలకొండ సుదర్శన ఆచార్యులు, రామకృష్ణాచార్యులు, సుజిత్ కుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



ఖాసీంపేట ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

ఘనంగా పడిపూజ

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో మకర జ్యోతి దర్శనం పురస్కరించుకొని మంగళవారం రాత్రి పడిపూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్ గౌడ్, ఎలిగేటి రాములు, దండె రవిందర్, నలుమాచు రామకృష్ణ, పైడ మహేశ్, మామిడాల నిరంజన్, కెల్లేటి మల్లేశం, పోతు రాజ్‌కుమార్, అర్చకులు పాలోజు చరణాచార్యులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో డప్పు కళాకారుల ప్రదర్శన



మాట్లాడుతున్న కళాకారులు

హుజూరాబాద్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బుధవారం మాదిగ కళాకారుల డప్పు ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రాంచంద్రం మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతుకలు లక్ష డబ్బుల మాదిగల మహా ప్రదర్శన జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్, ప్రభు, రాజేశ్వర్, శ్రీనివాస్, అనిల్, వసంత్, రవీందర్, శేఖర్, సమ్మయ్య, ప్రభాకర్, ఐలయ్య, రాజలింగం, కొమరయ్య, ఐలయ్య, సారయ్య, అచ్యుత్, మొగిలయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

వీణవంక: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే వెయ్యి గొంతుకలు, లక్ష డప్పుల మాదిగల గుండె చప్పుడు ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ బిడ్డ తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోరె అరుణ్, కళాకారుల మండల అధ్యక్షుడు అంబాల మధునయ్య విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో కళామండలి రథ యాత్ర రాష్ట్ర కోఆర్డినేటర్ రామంచ భరత్ బుధవారం ప్రదర్శన గూర్చి వివరించారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ అమలు కావడంలేదని, ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మహేందర్, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి సర్వే

జమ్మికుంట: రైతు భరోసా అమలుకు సాగు భూముల సర్వే ఈ నెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని తహసీల్దార్ రమేశ్, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ బుధవారం తెలిపారు.



చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో హుస్నాబాద్-కరీంనగర్ ప్రధాన రోడ్డు పక్కన మిషన్‌భగీరథ పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. వాహనాల రాకపోకల వల్ల పైపులు పగిలిపోయినప్పటికీ మరమ్మతు పనుల్లో నాణ్యతలేకపోవడం వల్లే ధ్వంసమవుతున్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఎం.రమేశ్, గ్రామప్రత్యేకాధికారి, తహసీల్దార్, ఫోన్ నంబర్: 9652402499

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

అనర్హులను ఎంపిక చేయొద్దు

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులకు సంబంధించి అర్హుల ఎంపికపై తహసీల్దార్ రాణి, ఎంపీడీవో పుల్లయ్యతో కలిసి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు ఆయా శాఖ అధికారులతో కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామ సభలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అనర్హులను ఎంపిక చేస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

గంగాధర: మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశహాల్‌లో జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ మండలాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపిక విధానంపై అవగాహన కల్పించారు.

శంకరపట్నం: గ్రామాల్లో పారదర్శకంగా సర్వే చేయాలని ప్రత్యేక అధికారి నాగార్జున అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో పథకాలపై పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, రెవెన్యూ సిబ్బందికి అవగాహన సమావేశం నిర్వహించారు. సర్వే, ఎంపిక ప్రక్రియ రాజకీయ ఒత్తిళ్లకు గురికాకుండా గ్రామసభల ద్వారా ఎంపిక చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలు అర్హులకు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వీణవంక: పరిషత్ కార్యాలయ ఆవరణలో పలు సంక్షేమ పథకాలపై మండల ప్రత్యేకాధికారి కొంరయ్య ఆధ్వర్యంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

చొప్పదండి: అర్హుల ఎంపికకు వార్డుల వారీగా పరిశీలన కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, వార్డు ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకే పెద్ద పీట వేయాలని తహసీల్దార్ నవీన్ కుమార్ కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో అర్హుల ఎంపికలపై వ్యవసాయ, పంచాయతీరాజ్, రెవెన్యూశాఖలతో ప్రత్యేకాధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ట్రాఫిక్‌రూల్స్‌తో ప్రమాదాల నియంత్రణ



హుజూరాబాద్: మాట్లాడుతున్న ఎంవీఐ వేణు



జమ్మికుంట: అవగాహన కల్పిస్తున్న సీఐ రవి

హుజూరాబాద్: ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తే ప్రమాదాలను నియంత్రించవచ్చని హుజూరాబాద్ ఎంవీఐ కంచె వేణు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం పురస్కరించుకొని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి, మొబైల్‌వినియోగిస్తూ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. వాహనాలకు సంబంధించి ఇన్సూరెన్స్, ట్యాక్స్, పొల్యూషన్ రికార్డులు వెంట ఉండేలా చూసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, ఆటో యూనియన్ నాయకులు రాంభద్రస్వామి, కుమార్, రాకేశ్, శ్రీనివాస్, రోహిత్, కొంరయ్య, కిరణ్ పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలో టౌన్ సీఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతాపై బుధవారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని, వాహనాలకు సంబంధించి పత్రాలు వెంట ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్, మైనర్లకు వాహనాలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి**

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్ గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు, మాజీ సర్పంచ్ చెప్యాల వేణు(42) మంగళవారం గుండె పోటుతో మృతిచెందాడు. మృతదేహంపై సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు.

● **శతాధిక వృద్ధుడి మృతి**

సైదాపూర్: మండలంలోని లస్మన్నపల్లిలో శతాధిక వృద్ధుడు పర్శ బాలయ్య(108) బుధవారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరారలు... రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడని ఆయనకు ముగ్గురు కుమారులు, కుమార్తె, మనుమలు, మనుమరాళ్లు, మునిమనుమలు ఉన్నారు.

● **ఎమ్మెస్సార్‌కు నివాళి**

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెస్సార్ (ఎం.సత్యనారాయణరావు) జయంతి నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

● **సామాజిక ఉద్యమ నేతకు నివాళి**

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని ధర్మారంకు చెందిన సామాజిక ఉద్యమ నేత, తెలంగాణ జేఏసీ, విద్యావంతుల వేదిక, బీఎస్పీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు, అంబేడ్కరిస్ట్ చెప్యాల ప్రభాకర్ మృతి చెందగా బుధవారం డీటీఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, సైదాపురం మాజీ ఎంపీపీ వెంకట్రాజం, సదానందం, జగన్నాథం, వేల్పుల ప్రభాకర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి నివాళి అర్పించారు.

● **గ్రూపు రాజకీయాలకు తావులేదు**

వీణవంక: గ్రూపు రాజకీయాలకు తావులేదని, పార్టీ లైన్ దాటితే ఎవ్వరినైనా ఉపేక్షించమని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ నాయకులను హెచ్చరించినట్టు తెలిసింది. బుధవారం హుజూరాబాద్ మండలం సింగపూర్‌లో మండలంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

● **కేసు నమోదు**

గన్నేరువరం: మండలంలోని సాంబయ్యపల్లెకు చెందిన ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తాండ్ర నరేష్ తెలిపారు. మైలారం ఎస్సీకాలనీ వద్ద రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మంగళవారం ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ కారులో వెళ్తుండగా ఏంటనీ కాలనీవాసులు అడిగినందుకు కులం పేరుతో దూషించి దాడి చేశారని జక్కనపెల్లి లక్ష్మణ్ ఫిర్యాదుతో బుధవారం కేసు నమోదు చేశామని వివరించారు.

● **ముందస్తు అరెస్ట్**

జమ్మికుంట: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని పీఏసీఎస్ చైర్మన్ సంపత్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. అక్రమ కేసులు ఎత్తేయాలని లేదంటే నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

● **ఫ్లెక్సీ చించివేత**

వీణవంక: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫ్లెక్సీని ఏర్పాటు చేయగా గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం కలకలం రేపింది. ఫ్లెక్సీలో కాంగ్రెస్‌పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఫొటో లేకుండా బల్మూరి ఫొటో మాత్రమే ఉండటం చర్చనీయాంశంగా మారింది. సంఘటన పోలీస్‌స్టేషన్‌కు చేరినట్టు సమాచారం.

● **'దళితబంధు నిలిపేసింది కౌశిక్‌రెడ్డినే'**

జమ్మికుంట: హుజూరాబాద్ ఎన్నికల్లో ఓట్ల కోసం దళితబంధు రాకుండా నిలిపివేసింది ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అని కాంగ్రెస్ నాయకుడు వాసాల రామస్వామి ఆరోపించారు. బుధవారం పట్టణంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

ఆపదలో నేనున్నానంటూ..

తిమ్మాపూర్: ఆయన స్వగ్రామం కాదు.. రాజకీయంగా ఉపయోగపడే ఊరు అసలే కాదు. సాటి మనిషిగా కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవాలనుకున్నాడు. వరదతో నష్టపోయినవారికి రూ.50 వేల విలువైన సరుకులు పంపిణీ చేసి ఉదారత చాటుకున్నాడు నుస్తులాపూర్ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్. మండలంలోని మన్నెంపెల్లి గ్రామంలో నాలుగు రోజుల క్రితం తోటపల్లి రిజర్వాయర్ డీ4 కెనాల్‌కు గండిపడటంతో పలువురి ఇళ్లలోకి నీరు చేరింది. నిత్యావసర సరుకులతోపాటు ఇతర వస్తువులు తడిసిపోయాయి. సంక్రాంతి పండుగ వేళ కష్టాల్లో ఉన్న బాధితులకు నేనున్నానంటూ మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్‌తో కలిసి ఒక్కో కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. రమేశ్‌కు పొన్నం అనిల్ గౌడ్‌తో పాటు బాధితులు, పలువురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నార్ల అశోక్, నాంపల్లి శంకర్, శ్రీకాంత్, పెట్టం రమేష్, బీనపల్లి రాజయ్య, బాలయ్య, సంపత్, గుంటి కిష్టయ్య, బౌత్ గంగాధర్, రావుల మల్లేశం, అసోద అంజయ్య, సాయికృష్ణ, సాగర్, ఉప్పులేటి తిరుపతి, సుధగోని శ్రావణ్‌కుమార్, సదయ్య, పార్నంది సంపత్, పోచమల్లు, స్వామి, బొజ్జ శ్రీనివాస్, బూడిద కిశోర్, రంజిత్, రమేశ్, దరిపల్లి వేణుకుమార్, బోయిని శ్రీకాంత్, బుర్ర శ్రీనివాస్, మాచర్ల నర్సయ్య, గోదారి నాగేంద్ర, కామెర బొందయ్య పాల్గొన్నారు.



గ్రామంలోని బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న రావుల రమేశ్, పొన్నం అనిల్ గౌడ్, తదితరులు

ఊరంతా స్వీట్లు పంపిణీ



స్వీట్లు అందిస్తున్న పోలు రాము, రమేశ్

తిమ్మాపూర్: సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము, రమేశ్ తిమ్మాపూర్‌లో మంగళవారం స్వీట్లు పంపిణీ చేశారు. సుమారు 1600 కుటుంబాలకు స్వీట్ బాక్సులు అందజేసి ప్రతీ ఒక్కరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండగ సందర్భంగా అందరి ఇళ్లకు వెళ్లి ఆప్యాయంగా పలకరించడం ఆనందంగా ఉందన్నారు.